కేటాయించారని, ఇందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్

## సాహిత్యం ఎక్కువైంది-సమాచారం తక్కువైంది ● తప్పుడు ప్రచారం, స్వార్థ ఉపన్యాసాలను జనం గమనిస్తారన్న కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజలను మభ్యపెట్టేలా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. 2014లో దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేయడాన్ని ప్రారంభించిన కేసీఆర్ అదే మోసపూరిత ధోరణిని కొనసాగిస్తున్నారన్నారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు కేసీఆర్ సర్కారు ఏం చేసిందో చెప్పుకోలేక కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టేందుకే బడ్జెట్ పెట్టుకున్నట్లు అనిపించిందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చదివిన వేల పుస్తకాల్లోని భాషా జ్ఞానాన్ని ఈ బడ్జెట్‌లో కూర్చారని ఆయన ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో సాహిత్యం ఎక్కువైంది... సమాచారం తక్కువైంది. మొత్తం కుటుంబ సందేశమే ఆవిష్కృతమైందని పేర్కొన్నారు. వివిధ రంగాలకు గత బడ్జెట్లలో ప్రకటించిన నిధులనే అక్షరం కూడా మార్చకుండా ఈ బడ్జెట్‌లోనూ జోడించారని ఆయన ఆరోపించారు. ఇవన్నీ సరిపోవన్నట్లు కల్వకుంట్ల కుటుంబ ప్రచారానికి వెయ్యి కోట్లను కేటాయించడం హాస్యాస్పదమన్నారు. 45 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న కేంద్ర ప్రభుత్వమే ప్రచారం కోసం వెయ్యి కోట్లు కేటాయిస్తే 2.9 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న తెలంగాణ ప్రభుత్వం కూడా వెయ్యి కోట్లను ప్రచారానికి కేటాయించడాన్ని కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ఇదేనా తెలంగాణ సమాజం కోరుకుంటున్న గుణాత్మకమైన మార్పని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రాన్ని విమర్శించడమే టీఆర్ఎస్ ప్రభుత్వానికి, కల్వకుంట్ల కుటుంబానికి ఓ పనిగా మారిందన్నారు. మోదీ సర్కారుపై బురదజల్లడం వల్ల తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ తమది ముమ్మాటికి కుటుంబ ప్రభుత్వమేనని అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. 1200 మంది అమరుల బలిదానం, మరెందరో మంది మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు చేసిన త్యాగాలు కల్వకుంట్ల కుటుంబం కోసం కాదన్నారు. బీజేపీ తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చింది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకే తప్ప కల్వకుంట్ల కుటుంబానికి అధికారాన్ని కట్టబెట్టడం కోసం కాదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవడం సాధ్యం కాకపోవడంతోనే కేటీఆర్ ఆత్మరక్షణలో పడి అర్థరహితమైన విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే అవకాశం చేజారిందన్న బాధలో కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను, ఆయన పరిస్థితిని తాను అర్థం చేసుకోగలనని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్ ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కామెంట్

- బడ్జెట్‌లో సాహిత్యం ఎక్కువైంది.. సమాచారం తక్కువైంది
- ఆత్మస్తుతి, పరనింద అన్నట్లుగా తెలంగాణ బడ్జెట్ ప్రసంగం
- చేసింది చెప్పుకోమంటే..కేంద్రాన్ని విమర్శించేందుకే బడ్జెట్ పెట్టినట్లుంది
- అందమైన పదాలతో, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పారు
- 2014 నుంచి ఇలాంటి అంకెల గారడీతో ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు
- తప్పుడు ప్రచారం, స్వార్థపూరిత ఉపన్యాసాలు, - ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, ప్రజాజ్వాల:

తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేలా మరోసారి బడ్జెట్ ను బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిందని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి విమర్శించారు. 2014లో దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకుండా మోసం చేయడాన్ని ప్రారంభించిన కేసీఆర్ అదే మోసపూరిత ధోరణిని కొనసాగిస్తున్నారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. 'ఇవాళ 2023-24 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం.. మొత్తం అబద్ధాలను, డాంభికాలను ప్రదర్శించింది. తెలంగాణకు కేసీఆర్ సర్కారు ఏం చేసిందో చెప్పుకోలేక.. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టేందుకే బడ్జెట్ పెట్టుకున్నట్లు అనిపించింది. ఇదే సమయంలో వారి ప్రభుత్వం ప్రజలను ఎలా మోసంచేస్తోంది. ఎలా అవాస్తవాలను చెబుతోంది. బడ్జెట్ లో నిధులు కేటాయించి వాటిని ఎందుక ఖర్చుచేయలేకపోతోంది. దళితబంధు పూర్తిగా ఎందుకు అమలుచేయడం లేదు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వాగ్దానం ఎలా పక్కపెట్టారు, రాష్ట్రంలో అవినీతిని, ప్రభుత్వ వైఫల్యాలను కూడా కూడా వివరించి ఉంటే బాగుండేది' అని ఆయన అన్నారు.ఆత్మస్తుతి, పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం కొనసాగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చదివిన వేల పుస్తకాల్లోని భాషా జ్ఞానాన్ని ఈ బడ్జెట్ లో కూర్చారన్న కిషన్ రెడ్డి.. ఈ బడ్జెట్ ను 'సాహిత్యం ఎక్కువైంది. సమాచారం తక్కువైంది. కుటుంబ సందేశమే ఆవిష్కృతమైంది' అని పేర్కొన్నారు.వివిధ రంగాలకు గత బడ్జెట్లలో ప్రకటించిన నిధులనే అక్షరం కూడా మార్చకుండా ఈ బడ్జెట్ లోనూ జోడించారన్నారు. ఇవన్నీ సరిపోవన్నట్లు కల్వకుంట్ల కుటుంబ ప్రచారానికి రూ.1000 కోట్లను కేటాయించడం.. హాస్యాస్పదమన్నారు. 45 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న కేంద్ర ప్రభుత్వమే.. ప్రచారం కోసం వెయ్యికోట్లను కేటాయిస్తే.. 2.9 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న తెలంగాణ ప్రభుత్వం కూడా వెయ్యి కోట్లను ప్రచారానికి కేటాయించడాన్ని కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ఇదేనా తెలంగాణ సమాజం కోరుకుంటున్న గుణాత్మకమైన మార్పు అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రాన్ని విమర్శించడమే టీఆర్ఎస్ ప్రభుత్వానికి, కల్వకుంట్ల కుంటుంబానికి ఓ పనిగా మారిందన్నారు. మోదీ సర్కారుపై బురదజల్లడం వల్ల తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లుగా రాష్ట్రానికి ఏం చేసిందో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తున్నామన్న కిషన్ రెడ్డి.. ఈ విషయాన్ని చెప్పకుండా తెలంగాణకు కేసీఆరే దిక్కు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి తనయుడు తమది ముమ్మాటికే కుటుంబ ప్రభుత్వమే అని అంగీకరించిన విషయాన్ని కేంద్రమంత్రి ప్రస్తావించారు. 1200 మంది అమరుల బలిదానం, మరెందరో మంది మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు చేసిన త్యాగాలు కల్వకుంట్ల కుటుంబం కోసం కాదన్నారు. బీజేపీ తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చింది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకే తప్ప కల్వకుంట్ల కుటుంబానికి అధికారాన్ని కట్టబెట్టడం కోసం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవడం సాధ్యం కాకపోవడంతోనే కేటీఆర్.. ఆత్మరక్షణలో పడి అర్థరహితమైన విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పరాభవం తర్వాత ఫ్రస్ట్రేషన్లో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. 'ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే అవకాశం చేజారిందన్న బాధలో కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన పరిస్థితిని నేను అర్థం చేసుకోగలను' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఫామ్ హౌజ్ ఫైల్స్ కేసులో హైకోర్టు జోక్యం చేసుకుని కేసును సీబీఐకి అప్పగించాలన్న నిర్ణయం పై స్పందిస్తూ.. ఈ కేసుకు సంబంధించి ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనైనా నిష్పాక్షిక విచారణ కోసం.. ఇన్నాళ్లుగా సేకరించిన ఆధారాలను సీబీఐతో పంచుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.

# మోదీని తిట్టకుంటే ఆ కుటుంబానికి పూటగడవట్లేదు

- దుబ్బాక, హుజూరాబాద్‌లో ఓడినందుకే కేటీఆర్ సీఎం కాలేదు
- తెలంగాణ బడ్జెట్‌లో సాహిత్యం ఎక్కువైంది... సమాచారం తక్కువైంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రతిరోజూ, ప్రతి గంట.. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించకుంటే కల్వకుంట్ల కుటుంబానికి పూట గడవట్లేదని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్రంపై



You are already on last page

రన్న కిషన్ రెడ్డి.. ఈ బడ్జెట్‌లో 'సాహిత్యం ఎక్కువైంది. సమాచారం తక్కువైంది. కుటుంబ సందేశమే ఆవిష్కృతమైంది' అని వ్యాఖ్యానించారు.

సోమవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఒక జిమ్మిక్కు అని ఎద్దేవా చేశారు. ఫాంహౌజ్ ప్రభుత్వం బడ్జెట్‌లో ఉన్నవన్నీ అబద్ధాలు, అమలుకాని వాగ్దానాలు, అవాస్తవ గణాంకాలని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రకటనలు, ప్రచారానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లను కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం బడ్జెట్ లెక్కలు వేరుగా ఉంటాయనీ. తమ కుటుంబం కోసమే తెలంగాణ వచ్చిందన్న విధంగా ఆ కుటుంబం వ్యవహరిస్తోందని విమర్శించారు. సీఎంగా కేసీ ... చి కేటీఆర్ ముఖ్యమంత్రి ... దుబ్బాక, హుజూరాబాద్, ... బీఆర్ఎస్ ఓడిపోవడంతో ... కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల జాతి రత్నాలు ఎలా అయ్యారో ముందు తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ బడ్జెట్ ఓ గిమ్మిక్కు

## కేటాయింపుల్లో అన్నీ అబద్ధాలే
## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సెటైర్లు



**దిశ, డైనమిక్ బ్యూరో:** తెలంగాణ బడ్జెట్ ఓ గిమ్మిక్కు.. అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో అన్నీ అబద్ధాలు, అవాస్తవ లెక్కలు, అమలుకాని వాగ్దానాలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ప్రకటనలు, పబ్లిసిటీ కోసం రూ.1,000 కోట్లను కేటాయించిన ఫామ్‌హౌస్ కుటుంబ ప్రభుత్వం ఇదని దుయ్యబట్టారు. పేదలకు భరోసానిచ్చే ఆరోగ్యశ్రీ పథకానికి తక్కువ నిధులు కేటాయించడం దారుణమని మండిపడ్డారు. భారీ బడ్జెట్ అంటూ దాంభికాలు పలుకుతోందని వాస్తవానికి సవరించిన అంచనాలు తగ్గిపోయాయని చెప్పారు. కేటాయింపుల్లో ఖర్చుచేసేది చాలా తక్కువే అని విమర్శించిన ఆయన ఇదీ బీఆర్ఎస్ ప్రభుత్వ బడ్జెట్లకున్న చరిత్ర.. అని ఆరోపించారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఇదే తంతు కొనసాగిందని, ఇలాంటి గిమ్మిక్కులతో ఫలితం లేదని ప్రజలకు అర్థమైందన్నారు. తెలంగాణ బడ్జెట్‌ను చూసి ప్రజలు విసుగుచెందుతున్నారని విమర్శించారు.